ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 03-09-2025 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. సెమికండక్టర్ సరఫరా తో మన దేశాన్ని ప్రపంచంలో విశ్వసనీయ భాగస్వామిగా ఉంచడం సెమికాన్ ఇండియా ముఖ్య ఉద్దేశ్యమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

2. ఇప్పటి డిజిటల్ యుగంలో అందుబాటులో ఉన్న విస్తారమైన అభ్యాస వనరులను విద్యార్థులు ఉపయోగించుకోవాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కోరారు.

3. GST కౌన్సిల్ 56వ సమావేశం ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభమైంది.

4. ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దులోని కర్రెగుట్టలు కొండ వద్ద ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ ను విజయవంతంగా నిర్వహించిన CRPF, ఛత్తీస్‌గఢ్ పోలీసులు, DRG, COBRA సిబ్బందిని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు న్యూఢిల్లీలో సత్కరించారు.

**EVE PM - SEMICON INDIA**

ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈరోజు న్యూఢిల్లీలోని యశోభూమిలో సెమికాన్ ఇండియా 2025 రెండవ రోజున సెమికండక్టర్ రంగంలోని నిపుణులతో సంభాషించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకించి సెమికండక్టర్‌కు సంబంధించిన వివిధ ఉత్పత్తులు , ప్రాజెక్టులను పరిశీలించారు. ఈ రోజు సెమికాన్ ఇండియాలో జరిగిన CEO ల రౌండ్‌టేబుల్ సమావేశం లో కూడా పాల్గొన్నారు. 3 రోజుల సెమికాన్ ఇండియా 2025 సమావేశాన్ని ప్రధా నమంత్రి నరేంద్రమోదీ నిన్న ప్రారంభించి న సంగతి తెలిసిందే . సెమికండక్టర్ సరఫరా తో మన దేశాన్ని

ప్రపంచంలో విశ్వసనీయ భాగస్వామిగా ఉంచడం ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం. సెమికండక్టర్ డిజైన్, తయారీ, సాంకేతిక అభివృద్ధికి కేంద్రంగా మారాలనే భారత్ దార్శనికతను సాకారం చేసుకునే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగుగా భావిస్తున్నారు. ఈ సమావేశంలో కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కూడా హాజరయ్యారు.

**NSD**

**PRESIDENT - TN VISIT**

ఇప్పటి డిజిటల్ యుగంలో అందుబాటులో ఉన్న విస్తారమైన అభ్యాస వనరులను విద్యార్థులు ఉపయోగించుకోవాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కోరారు. ఈరోజు తిరువారూర్‌లోని సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ తమిళనాడులో జరిగిన స్నాతకోత్సవం లో మాట్లాడుతూ రాష్ట్రపతి... విద్య ప్రాముఖ్యత కొనసాగించాలని, జ్ఞానాన్ని అభివృద్ధి చేయాలని అన్నారు. కొత్త విద్యా విధానాన్ని తిరిగి రూపొందించాలని, సమాజ వృద్ధికి మరింత సహకారం అందించాలని విద్యార్థులను కోరారు. కేంద్ర విశ్వవిద్యాలయం ఉన్నత విద్యా ప్రమాణాలను కొనసాగిస్తోందని అంటూ... విద్యార్థులు భవిష్యత్తులో మెరుగైన విద్యావంతులైన పౌరులుగా మారడానికి వీలుగా గ్రామీణ ప్రాంతాలకు విద్య ను విస్తరింపజేయాలని అన్నారు. 45 మంది గ్రాడ్యుయేట్లకు బంగారు పతకాలను, 44 మందికి డిగ్రీలను ప్రదానం చేశారు.

**NSD**

**REV JAISHANKAR - GERMAN FOREIGN MINISTER**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ ఈరోజు న్యూఢిల్లీలో జర్మన్ విదేశాంగ మంత్రి జోహన్ డేవిడ్ వాడేఫుల్ తో చర్చలు జరిపారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డాక్టర్ ఎస్ జైశంకర్... భారత్, జర్మనీ లు అంతరిక్ష సహకారం, యూరోపియన్ యూనియన్‌తో సంబంధాలను పెంపొందించుకోవడంపై చర్చించామని, ప్రాంతీయ, అంతర్జాతీయ, బహుపాక్షిక అంశాలపై అభిప్రాయాలు పంచుకున్నామని తెలిపారు.

**బైట్ - డాక్టర్ ఎస్ జైశంకర్**

**NSD**

**NABARD:**

వెనుకబడిన  సంస్థలకు సాధికారత కల్పించడం  , పాలన సంస్కరణలను ప్రోత్సహించడా  నికి జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు NABARD నిబద్ధత కలిగి ఉందని నాబార్డ్ చైర్మన్ షాజీ  KV  పునరుద్ఘాటించారు. ఈరోజు తెలంగాణ  ,  తమిళనాడు,  కేరళ,  కర్ణాటక,  మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లలో సహకార సంస్థలను బలోపేతం చేయడానికి  జరిగిన ప్రాంతీయ వర్క్ షాప్‌లో ఆయన  ప్రసంగించారు. సహకార మంత్రిత్వ శాఖలో జాయింట్ సెక్రటరీ సిద్ధార్థ్ జైన్      ప్రారంభ ఉపన్యాసం చేస్తూ...  గ్రామాలను అభివృద్ధి చేయడంలో, ఆహార భద్రతను పెంచడంలో సహకార సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని చెప్పారు.
**MSL**

**బ్రేక్**

**EVE GST COUNCIL MEETING**

GST కౌన్సిల్ 56వ సమావేశం ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభమైంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షత వహిస్తున్నారు. పన్ను సరళీ కరణ, హేతుబద్ధీకరణతో పాటు  భవిష్యత్ GST సంస్కరణలపై కౌన్సిల్ చర్చిస్తుంది. కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరీ ఢిల్లీ, గోవా, హర్యానా, జమ్మూ కశ్మీర్, మేఘాలయ, ఒడిస్సా రాష్ట్ర ముఖ్యమంత్రులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారు. అరుణాచల్ ప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, తెలంగాణ ఉప ముఖ్యమంత్రులు, మణిపూర్ గవర్నర్, ఇతర రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ఆర్థిక శాఖ మంత్రులుగా కూడా పాల్గొంటున్నారు. కాగా, ప్రధానమంత్రి నరేంద్రమోదీ గత నెలలో స్వాతంత్ర్య దినోత్సవం నాడు చేసిన ప్రసంగంలో వస్తువులు, సేవల పన్ను దేశానికి ఎలా ప్రయోజనం చేకూర్చాయో వివరించిన సంగతి తెలిసిందే. సామాన్యులు, రైతులు, మధ్యతరగతి ప్రజలు,   MSME లకు ఉపసమనం కలిగించే జీఎస్టీ కింద తదుపరి సంస్కరణల ప్రాముఖ్యతను గురించి మోదీ పునరుద్ఘాటించారు. అవసరమైన వస్తువులపై

పన్నులు తగ్గించడం, స్థానిక వ్యాపారులు, వినియోగదారులకు ఉపశమనం కలిగించే తదుపరి తరం జీఎస్టీ సంస్కరణలను దీపావళి నాడు ఆవిష్కరిస్తారని చెప్పారు.

**బైట్ ... నరేంద్రమోదీ**

**NSD**

**AMIT SHAH:**

ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దులోని కర్రెగుట్టలు కొండ వద్ద ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ ను విజయవంతంగా నిర్వహించిన CRPF, ఛత్తీస్‌గఢ్ పోలీసులు, DRG, COBRA సిబ్బందిని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు న్యూఢిల్లీలో సత్కరించారు. ఈ సంవత్సరం ఏప్రిల్ , మే మధ్య ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దులోని కుర్రగుట్టలు కొండలపై నిర్వహించిన ఈ భారీ మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్‌లో భద్రతా దళాలు 31 మంది మావోయిస్టులను చంపి వేశారు. ఈ ఏరివేత సమయంలో జవాన్లు ప్రదర్శించిన ధైర్యం, పరాక్రమం నక్సల్ వ్యతిరేక కార్యకలాపాల చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయంగా గుర్తుండిపోతుందని అమిత్ షా అన్నారు.

**NSD**

**RUSSIA-INDIA**

తమ దేశం నుంచి చమురు, ఇతర వస్తువుల దిగుమతులపై అమెరికా ఒత్తిడికి తలొగ్గకపోవడం పట్ల భారత్ వైఖరిని రష్యా ప్రశంసించింది. రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ - భారత వైఖరి, స్వేచ్ఛా వాణిజ్య సూత్రాల నిబద్ధతను ప్రతిబింబిస్తున్నాయని ఇండోనేషియా వార్తాపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. అంతకుముందు , ఆగస్టులో మాస్కోలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో తన చివరి సమావేశంలో నూ - SCO, BRICS, G20 వంటి ప్రపంచ వేదికలలో భారత్ , రష్యాల మధ్య బహుపాక్షిక సహకారాన్ని కూడా లావ్రోవ్ ప్రశంసించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈ సంవత్సరం చివర్లో జరిగే శిఖరాగ్ర సమావేశానికి భారతదేశాన్ని సందర్శించనున్నారు.

**NSD**

**SANJIO EP-1 03.09.2025**

**EVE PM - SEMICON INDIA**